# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

## టెండర్ ప్రకటన

NO.P4/797(01)/2025-DPTO/NTR

డిపిటిఓ, NTR జిల్లా వారి కార్యాలయము,
విజయవాడ, తేది. 28.05.2025.

విషయము:- APPTD (APSRTC) ఎన్.టి.ఆర్. జిల్లా లోని అన్ని డిపోలలో అనగా జగ్గయ్యపేట, తిరువూరు, విజయవాడ, గవర్నర్ పేట-I, గవర్నర్ పేట-2, ఇబ్రహింపట్నం, విద్యాధరపురం మరియు ఆటోనగర్ డిపోలలో గల A.C., Super Luxury/Non-AC Star Liner మరియు Ultra Deluxe బస్ సీట్ల "కెమికల్ వాష్" పనుల నిమిత్తము, ఆసక్తి కలిగిన మరియు అనుభవజ్ఞుల నుండి సీల్డు టెండర్లు కోరుట – గురించి

1. పని వివరములు:-

1) సీట్ల మీద నున్న డస్ట్ ను తొలగించుట.
2) సీట్ల పై దుమ్మును వ్యాక్యూమ్ క్లీనర్ ద్వారా శుభ్రము చేయుట
3) సీట్లు, బ్యాక్ సైడ్ ప్యాడింగ్ క్లాత్/ఫైబర్ పీటు, రూఫ్ సీలింగ్, ఇంటీరియర్ ప్రక్క భాగములు, క్యాబిన్ సైడ్ మరియు ఫ్లోరింగ్ కు కెమికల్ షాంపూ అప్లయి చేసి శుభ్రం చేయుట.
4) వ్యాక్యూమ్ క్లీనర్ ద్వారా మరల సీట్లను శుభ్రముచేయుట.
5) సీట్లు పై ఉన్న మరకలను తొలగించుట.
6) సీట్లు బ్యాక్ మరియు సైడ్ ఎ.బి.ఎస్.కవర్లు క్లీనింగ్
7) విండో గ్లాసులు ఇంటీరియర్ క్లీనింగ్.
8) విండో స్క్రీన్ గ్లాస్ లోపల బయట కెమికల్ ద్వారా క్లీనింగ్ చేయుట.
9) క్యాబిన్ ఏరియా, పార్సల్ రాక్స్ , 5 సీట్లు బ్యాక్ సైడ్ డోర్లు మరియు డోర్లు గ్లాస్ శుభ్రము చేయుట.
10) ఫ్లోరింగ్, ఫైబర్ మరియు రెగ్జిన్ ఐటమ్స్ ను సుభ్రపరచుటకు HD కెమికల్ ను వాడవలెను. ఫ్యాబ్రిక్ ను శుభ్రపరచుటకు 101 & 103 కెమికల్ ను వాడవలెను.
11) బ్లోయర్ ద్వారా సీట్ల పై తడిలేకుండా చేయుట.
12) ఫ్రెష్ నర్ ను స్ప్రే చేయుట(సెలూన్ మరియు క్యాబిన్ నందు).

**చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము : రూ.20,000/- లు.**

| అమరావతి /గరుడ/గరుడప్లస్ /ఇంద్ర/వెన్నల/ లో ఫ్లోరు (A/C) | సూపర్ లగ్జరీ/Non-AC స్టార్ లైనర్ | అల్ట్రా డీలక్స్ | మొత్తము |
|---|---|---|---|
| 75 | 150 | 10 | 235 |

1. కాలపరిమితి 2 సంవత్సరములు సంతృప్తికరముగా ఉన్నచో మరియొక సంవత్సరము పొడిగించబడును.
2. అన్ని బస్సులకు నెలకు ఒకసారి పైన పేర్కొన్న "పని వివరముల" లోని పనులను కెమికల్ క్లీనింగు చేయవలెను. టెండరు దారులు కెమికల్ వాష్ చేయుటకు బస్సుల రకమును బట్టి రేటు కోటు చేయవలెను. పైన పేర్కొన్న బస్సుల సంఖ్య పెరగొచ్చు లేదా తగ్గవచ్చు.
3. టెండరు దార్లు అన్నీ విషయాలలోనూ ఒకే రకంగా వేసిన, లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడును.

(త్రిప్పి చూడుము)

4. పై టెండరు లకు సంబంధించిన టెండరు ఫారములు (టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ )/ధరఖాస్తులను , డి.పి.టి.ఓ. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ వారి కార్యాలయము నందు **ది. 30.05.2025 నుండి ది.10.06.2025 వరకు అన్నీ పని రోజులలో ఉదయం 10.30 గంll ల నుండి సాయంత్రం 04.00 గంll ల వరకు రూ. 1,770/- (18% GST తో) లను చెల్లించి పొందవచ్చును.**
5. పూరించిన టెండరు ఫారములను – టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ ఫారములను విడి విడిగా కవరుల యందు ఉంచి ఆ రెండు కవరుల తో పాటు ఈ.ఏం.డి డీడీ ని జతపరచి మరియొక్క పెద్ద కవరు యందు ఉంచి డి.పి.టి.ఓ. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ వారి కార్యాలయము లో యేర్పరచిన టెండరు పెట్టెలో **ది.11.06.2025 మధ్యాహ్నం 14.00 గం. లు లోగా వేయవలెను. అదే రోజున మధ్యానం 15.00 గం. లకు టెండర్లు వేసిన వారి సమక్షంలో గాని, వారి ఆథరైజ్డ్ గా పంపిన ప్రతినిధుల సమక్షంలో గాని టెండర్లు తెరవబడును.**
6. టెక్నికల్ బిడ్ మరియు డిమానుస్ట్రేషన్ పండిట్ నెహ్రు బస్సు స్టేషన్ నందు గల విజయవాడ డిపో లో ది.12.06.2025 ఉదయం 10.00 గం. లకు టెండరు కమిటీ ఎదుట జరుపబడును. ఎంపిక చేయబడిన ఏజెన్సీ/ అభ్యర్ధులు టెండరు కమిటీ ఎదుట కెమికల్ వాష్ చేయు విధానము చేసి చూపించవలెను. ప్రైస్ బిడ్ ది.13.06.2025 న తెరువబడును. మరియు అదే రోజున టెండరు ఖరారు చేయబడును.
7. **డి.డి.ని "PUBLIC TRANSPORT DEPARTMENT, GOVERNMENT OF ANDHRA PRADESH, VIJAYAWADA, A/C No. 00000041318687907"**వారి పేరు మీద ఏదేని జాతీయ బ్యాంకు నుంచి పొందిన క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్ (చెక్కులు అనుమతించబడవు) తీయవలెను.
8. కాంట్రాక్ట్ పొందిన టెండరు దారుడు జి.ఎస్.టి. కోడ్ కలిగియున్నచో ప్రతి నెలా కాంట్రాక్టు విలువ మొత్తము పై జి.ఎస్.టి. కట్టవలెను. ఆ విధముగా కట్టిన జి.ఎస్.టి. విలువను తిరిగి పొందగోరిన యెడల సదరు జి.ఎస్.టి. రశీదు నకలు నెలవారీ క్లైయిమ్ తో జతపరచవలెను మరియు కాంట్రాక్టు విలువ పై జి.ఎస్.టి. టి.డి.ఎస్. 2% (సి.జి.ఎస్.టి.-1%, ఎస్.జి.ఎస్.టి.-1%) మినహాయించబడును.
9. టెండర్లు వేసిన వారితో టెండరుకమిటీ వారు సంప్రదించి నిర్ణయం తీసుకుంటారు . టెండరు కమిటీ వారు తీసుకన్న నిర్ణయమే తుది నిర్ణయం .
10. నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు - నిబంధనలు టెండరు ఫారం తో పాటు ఇవ్వబడును.
11. ఏ విధమైన సంజయిషి ఇవ్వవలసిన అవసరం లేకుండానే టెండరు రద్దు చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని కార్పోరేషన్ వారికి అధికారము కలిగియున్నది.

**డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి**

**ఎన్.టి.ర్. జిల్లా,విజయవాడ**

దీని నకలు ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.

1. ఎన్.టి.ర్./కృష్ణా జిల్లా లోని అన్ని డిపో మేనేజర్లకు/పండిట్ నెహ్రు బస్ స్టేషన్ నోటీసు బోర్డులకు
2. మండల రెవెన్యూ ఆఫీసర్(అర్బన్), విజయవాడ వారికి
3. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎన్.టి.ర్. జిల్లా, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/జోన్-2 మరియు డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, జోన్-2, విజయవాడ వారికి
4. డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి, ఎన్.టి.ర్. జిల్లా, విజయవాడ కార్యాలయాము వారి నోటీసు బోర్డులలో వేసి తగు ప్రచారము ఇవ్వవలసినదిగా కోరడమైనది.